# దేశంలో ఉన్మాదం పెరిగిపోతోంది

**మల్లిఖార్జున ఖర్గే పై దాడి యావత్తు దళిత జాతిపైన దాడి**

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్**



కరీంనగర్,ఆగస్టు 15(వాయిస్ టుడే): దేశంలో ఉన్మాదం పెరుగుతుందని,ప్రతిపక్ష పార్టీ అధ్యక్షుడు,సీనియర్ నాయకులు, దళిత నేత అయిన మల్లిఖార్జున ఖర్గే ఉదంతమే దానికి ఉదాహరణ అని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఆయన మాట్లాడుతూ నేడు ఒక గొప్ప పర్వదినం 80 వ సంవత్సరంలోకి అడుగుపెడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా నిన్న ఉత్తరాఖండ్ రాష్ట్రంలో కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రం కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా ఉన్నారు కేంద్రం శాఖ మంత్రిగా అమిత్ షా ఉన్నారు.ఒక ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా పనిచేసిన జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదీర్ఘ రాజకీయ అనుభవిజ్ఞులు అయిన మల్లికార్జున ఖర్గే ను భారతీయ జనతా పార్టీకి చెందిన మతోన్మాద వ్యక్తులు అవమానించడం పట్ల భారతదేశ దళిత జాతి బిడ్డల మనసులను క్షోభ గురి చేశారు.మొదటినుండి మతోన్మాద బిజెపి పార్టీ దళిత అణగారిన వర్గాలను అణిచివేసే ప్రయత్నం చేస్తుంది.ఇప్పటివరకు ప్రధాని మోడీ కేంద్రం శాఖ మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు క్షమాపణలు చెప్పడం గాని అవమాన పరిచిన వ్యక్తులపై చర్యలు తీసుకున్నట్లు ఇలాంటి దాఖలాలు కనిపించలేదు.మొన్న నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో విద్యార్థులపై జరిగిన దాడులతో వారి మనస్తత్వం బయటపడింది. ప్రధాని నరేంద్ర మోడీ శాఖ మంత్రి అమిత్ షా ఈ వ్యవహారంలో దేశ ప్రజలందరికి క్షమాపణలు చెప్పాలి. ఒక దళిత వర్గానికి చెందిన జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు సభలో మాట్లాడు వెళ్లిన తర్వాత ఆ ప్రాంతాన్ని శుద్ధి చేయడం పట్ల వారి ఆలోచన ఏమిటి బహిర్గతం చేయాలి.తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఈ సంఘటన పట్ల ఏం సమాధానం చెప్తారు.బిజెపిలో ఉన్న దళిత జాతి బిడ్డలు బిజెపి పట్ల మీకు ఎప్పటికైనా ప్రమాదం పొంచి ఉందని గుర్తించాలి.ప్రతియటా కొన్ని లక్షల కోట్ల రూపాయలు కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం జీఎస్టీ పన్నుల రూపంలో కడుతుంది.కేంద్ర ప్రభుత్వ పథకాలపై సీఎం రేవంత్ రెడ్డి ఫోటో ఎందుకు పెట్టడం లేదు. దామాషా ప్రకారం కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి ఎంత చెల్లిస్తుంది లెక్క తీయాలి.పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎన్ని నిధులు ఇస్తున్నారు తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ఎన్ని నిధులు ఇస్తుంది చర్చిద్దాం.స్మార్ట్ కార్డ్ ద్వారా ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం లబ్ధిదారులకు చేరే విధంగా ప్రభుత్వం నేడు అధికారికంగా అందజేయడం జరిగింది దానిని కూడా రాజకీయం చేస్తున్నారు.పేద వారి పథకాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారు. డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ బిజెపి ఆర్ఎస్ఎస్ మతోన్మాద బుద్ధితో మల్లికార్జున ఖర్గే ను అవమానించిన సంఘటన పట్ల యావత్ దళిత బిడ్డలు అందరూ తమను అవమానించినట్లుగా భావిస్తున్నారు.ఈ సంఘటన మీద పూర్తిస్థాయి హైకోర్టు సిట్టింగ్ జడ్జిద విచారణ జరిపించి రెండు కఠినంగా శిక్షించాలని బిజెపి మొదటి నుండి అన్ని వేదిక లేవాలి ఆలోచన విధానంలో మనువాద భావజాలాన్ని పాటిస్తూ ముఖ్యంగా దళిత బహుజనులను అడుగడుగునా అణచివేసే ప్రక్రియ చేపడుతున్నారు దానిలో భాగంగానే రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తే ఈనాడు కాంగ్రెస్ పార్టీ జూనియర్ గాంధీ రాహుల్ గాంధీ నాయకత్వంలో తిప్పి కొట్టడం జరిగింది.ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరుద్ధమైతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేయడానికి సిద్ధంగా ఉన్నాను తక్షణమే మోడీ,అమిత్ షా బహిరంగంగా క్షమాపణ చెప్పాలంటే మేం చేస్తున్నాం అన్నారు.ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మల్లికార్జున కార్గే ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఒక సభలో ప్రసంగించి వెళ్లిన తర్వాత ఆ సభా ప్రాంగణం మల్లికార్జున గారు ఉండడం వల్ల అది కలుషితమైందని భావించి గంగాజలాలతో దాన్ని శుద్ధి చేయడం జరిగింది ఈ అవమానం పట్టా ప్రజాస్వామ్యానికి ఇది గొడ్డలి పెట్టు లాంటిది.140 సంవత్సరాలు చరిత్ర గల ఒక జాతీయ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడు అయిన ఒక దళిత బిడ్డని అవమానించడం హేయమైన చర్య.ఏమాత్రం సంకోచించకుండా బిజెపి ఆర్ఎస్ఎస్ ఈ విషయంలో దళిత జాతికి బహుజన బిడ్డలందరికీ క్షమాపణ చెప్పాలని ఆ స్థలాన్ని గంగాధరంతో శుద్ధి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.బిజెపి ఆర్ఎస్ఎస్ పార్టీలను దళిత జాతి వ్యతిరేకించాలని కోరుతున్నాము అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం నాయకులు సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,ఆరెపల్లి మోహన్,ఆకారపు భాస్కర్ రెడ్డి,ఎండి తాజ్, నిహాల్, గోపు మల్లారెడ్డి,కామ్పెల్లి కీర్తికుమార్,సురేందర్ పాల్గొన్నారు.



## ప్రతిభకు వేదికగా బాస్కెట్‌బాల్ టోర్నీ

### మాజీ మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్,ఆగస్టు 15(వాయిస్ టుడే): నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో ఔల్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంభమైంది.విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికితీసే లక్ష్యంతో అండర్-14,అండర్-17,అండర్-19 విభాగాలలో ఈ పోటీలను ఏర్పాటు చేశారు.ఈ టోర్నమెంట్‌ను కరీంనగర్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి గంగుల కమలాకర్,మాజీ మేయర్ రవీందర్ సింగ్,బిర్లా ఓపెన్ మైండ్స్ అండ్ ట్రినిటీ చైర్మన్ డి.ప్రశాంత్ రెడ్డి,తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ సీనియర్ ప్రెసిడెంట్ మహిపాల్,కిస్నా గోల్డ్ అండ్ డైమండ్ జ్యువెలరీ ప్రతినిధి వరుణ్ సంయుక్తంగా ప్రారంభించారు.ఈ టోర్నమెంట్‌కు జిల్లావ్యాప్తంగా ఉన్న వివిధ పాఠశాలలు,కళాశాలల నుంచి అనూహ్య స్పందన లభించింది.సుమారు 25 జట్లు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకుంటున్నాయి. యువ క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభను సానబెట్టి,వారిని జిల్లా మరియు రాష్ట్ర స్థాయి జట్లకు ఎంపికయ్యేలా తీర్చిదిద్దడమే ఈ టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రీడాభిమానులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కరీంనగర్,ఆగస్టు 15 (వాయిస్ టుడే): 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ, వికలాంగులు,వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ హాజరై జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమర యోధులను ఘనంగా సన్మానించారు. కరీంనగర్ జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అధికారులకు ప్రసంశ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మేడిపల్లి సత్యం,కవ్వంపల్లి సత్యనారాయణ,జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా, కరీంనగర్ సిపి గౌస్ ఆలం, మేయర్ కోలగాని శ్రీనివాస్, మున్నూరు కాపు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,గ్రంధాలయ చైర్మన్ సత్తు మల్లేష్,మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.



## నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు

**బీజేపీ నాయకుడు పండుగ నాగరాజు**

**ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ**

కరీంనగర్,ఆగస్టు 15(వాయిస్ టుడే): నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని,విద్యార్థులకు సరియైన విద్యను అందిస్తే రేపటి తరం తీర్చిదిదినట్లవుతుందని బీజేపీ నాయకుడు పండుగ నాగరాజు అన్నారు.11వ డివిజన్లో గౌతమి నగర్ లో కమ్యూనిటీ హాల్లో 80 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా డివిజన్ కు చెందిన గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు పండుగ నాగరాజు నోటుబుక్కులు,కంపాక్స్ బాక్సులు, పెన్నులు,పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం షేక్ అబ్దుల్ వాజిద్,కమ్యూనిటీ హాల్ నిర్వాహకులు అందే వంశీ,అమ్మిగల్ల రాజు,అమ్మిగన శీను,రాజు,ప్రశాంత్ పాల్గొన్నారు



## టిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

వేములవాడ,ఆగస్టు 15(వాయిస్ టుడే): టిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎందరో త్యాగధనుల ఆత్మబలిదానంతో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని ప్రతి ఒకరు ఆ మహాత్ములను స్మరించుకోవాలని, వేములవాడ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ అభ్యున్నతి కోసం,భవిష్యత్తు తరాల ఉజ్వల భవిష్యత్తు కోసం ఐక్యంగా ఉండి ముందుకు కొనసాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోప్ప బిక్షపతి, గొల్లపల్లి వేణు, తొగరి కరుణాకర్, కొప్పుల ప్రసాద్, షబ్బీర్, షహీద్ పాషా, మూర్తి రెడ్డి, మధు, బిక్షపతి, భరత్, శ్రీనివాస్, సురేందర్, మునిష్, ప్రసాద్, పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కరీంనగర్,ఆగస్టు 15(వాయిస్ టుడే): భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం ప్రపంచంలోని ఎన్నో దేశాలకు ఆదర్శనీయమని, మార్గదర్శకమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.స్థానిక అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ భారతదేశంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతున్నదని ప్రత్యేకంగా వ్యవసాయ రంగంలో,మౌళిక సదుపాయాలలో ముందంజలో నిలుస్తున్నదని తెలుపుతూ ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కృషి చేయాలని మరియు వాటిని సాధించి సమాజంలో అత్యుత్తమ ఖ్యాతిని సొంతం చేసుకోవాలని వారు సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత దేశ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందిస్తున్నారని మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్తమ ఫలితాలు సాధిస్తుందని మరియు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్నదని చెప్పారు.అల్ఫోర్స్ విద్యా సంస్థలు సైతం ప్రతి సంవత్సరం రెట్టింపు ఫలితాలు సాధిస్తున్నదని,ప్రముఖ విద్యాసంస్థల్లో విద్యార్థులు సీట్లను సాధిస్తూ అల్ఫోర్స్ ఖ్యాతిని రెట్టింపు చేస్తున్నారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు



## ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

నర్సాపూర్ (వాయిస్ టుడే): ఆగస్టు 15 తేదీ 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హత్నూర మండల పరిధిలోని మధుర గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో శనివారం నాడు జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు గురునాథ్ నర్సాపూర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బిక్షపతి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రాన్ని అందించిన ఎందరోయోధుల పోరాటాలు సమరస్కరించుకుంటూ తీవరణ పథకాన్ని ఎగురవేయడం జరిగిందని వారు తెలిపారు దేశ స్వాతంత్ర వేడుకల అపురూప ఘట్టమైన 8వ స్వాతంత్ర దినోత్సవ ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు దేశభక్తి భావాలను చాటుతూ జాతి కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు ఘన నివారణర్థిస్తూ దేశ ప్రజలందరికీ హృదయపూర్వక స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ను ఎగుర వేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.**

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.**

**ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన.**

**ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంస పత్రాలు పంపిణీ**



సిరిసిల్ల, ఆగస్టు 15 (వాయిస్ టుడే): దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణ లోని పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య వేడుకలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండా ను ఎగురవేసి.. వందనం చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను వెల్లడించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులు, పోలీస్, మున్సిపల్, గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ ఎస్పీ మహేష్ బి గితె తదితరులు ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.శకటాల ప్రదర్శన,వ్యవసాయ, ఉద్యానవన శాఖ, చేనేత జౌళి శాఖ, మత్స్య శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పశు సంవర్ధక శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, అగ్ని మాపక శాఖ, ఆర్టీసీ, గృహ నిర్మాణ శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, పౌర సరఫరాల, సర్వే అండ్ రెవెన్యూ శాఖ, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పనులు, వివరాలు, పథకాలతో రూపొందించిన శకటాలు ప్రదర్శించారు. స్టాళ్ల ప్రదర్శన, అలాగే గ్రామీణ అభివృద్ధి శాఖ, వ్యవసాయ, ఉద్యానవన, పోలీస్ శాఖ, 17వ బెటాలియన్, అటవీ శాఖ, లీడ్ బ్యాంక్ తదితర శాఖల ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తదితరులతో కలిసి పరిశీలించారు. వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు, మంచి శకటాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, నగదు అందజేసి .. అభినందించారు.

**మహిళా సంఘాల సభ్యులకు ఈ స్కూటీ, ఈ ఆటోల పంపిణీ.**

స్త్రీ నిధి ద్వారా జిల్లా లోని మహిళా సంఘాల సభ్యులకు ఈ స్కూటీ, ఈ ఆటో లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్పీ అతిథులతో కలిసి పంపిణీ చేశారులి. రూపాయలు లక్ష విలువైన ఈ స్కూటీలు 24 మందికి, రూపాయలు 14 లక్షల 25 వేల విలువైన ఈ ఆటోలను అందజేశారు.

**120 కోట్లకు పైగా రుణాలు**

855 మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు రూ. 100 కోట్ల 12 లక్షలు, అలాగే 847 సంఘాలకు స్త్రీ నిధి రూ. 20 కోట్ల 66 లక్షల రుణాలను పంపిణీ చేశారులి.

**దివ్యాంగులకు..**

టీవీ సీ సీ స్కీమ్ కింద జిల్లాలోని పలువురు దివ్యాంగులకు ఆటో, హైబ్రిడ్ వీల్ చైర్ అటాచ్మెంట్ పంపిణీ చేశారు. కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన దుంపేటి కుమారస్వామికి ఎలక్ట్రిక్ ఆటో, గుర్రంవాణిపల్లికి చెందిన కంది తిరుమల్ రెడ్డి, ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన కొమిరే పరశురాముకు హైబ్రిడ్ వీల్ చైర్ అటాచ్మెంట్ ను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్పీ తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్మన్లు జిందం కళ, పుల్కం రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, డీఆర్డీఓ లక్ష్మీ నారాయణ, జిల్లా ప్రణాళిక24 అధికారి పీబీ శ్రీనివాసాచారి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, ఏవో రాంరెడ్డి, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్ కుమార్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**